


# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 05-09-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 306 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## దేవాదాయ శాఖకు తితిదే మరింత చేయూత

### ఏటా రూ.50 కోట్లు ఇవ్వాలని ఆర్డినెన్స్ జారీ



అమరావతి: దేవాదాయ శాఖకు తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఏటా రూ.50 కోట్లు ఏకమొత్తం కింద చెల్లించేలా ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. అందులో నుంచి దేవాదాయ శాఖ పరిధిలోని సర్వ శ్రేయో నిధి(సీజీఎఫ్)కి రూ.40 కోట్లు, అర్చకులు, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి(ఏడబ్ల్యూఎఫ్)కి రూ.5 కోట్లు, దేవాదాయ పరిపాలక నిధి(ఈఏఎఫ్)కి రూ.5 కోట్ల చొప్పున కేటాయిస్తారు. ఇప్పటివరకు 1987 దేవాదాయశాఖ చట్టం ప్రకారం తితిదే సీజీఎఫ్‌కు ఏటా రూ.1.25 కోట్లు, ఏడబ్ల్యూఎఫ్, ఈఏఎఫ్‌లకు చెరో రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.2.25 కోట్లు చెల్లిస్తోంది. రాష్ట్రంలో జాయింట్ కమిషనర్ కేడర్ కలిగిన ఇతర దేవాలయాలు తితిదే కంటే ఎక్కువ మొత్తాన్ని ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీశైలం దేవస్థానం ఏటా రూ.30 కోట్లు చెల్లిస్తోందని తెలిపారు. దీంతో తితిదే

తరువాయి 2లో..

## 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్ల నియామకం



అమరావతి : రాష్ట్రంలో 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్లను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్టర్ల వివరాలను శనివారం వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల కృష్ణ, హోం మంత్రి మేకతోటి సుచరిత, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం ఊసే లేదన్నారు. రాజ్యసభ సీటు విషయంలో బాబు ఎస్సీలను అవమానించారన్నారు. చంద్రబా బు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంక్‌గానే చూశారన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా డైరెక్టర్ల నియమకంలోనూ పాల్గొని అన్ని వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. సామాజిక న్యాయం కార్పొరేషన్ల స్థాయి లో అమలయ్యే విధంగా తయారు చేశారన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలకు 58 శాతం పదవులు ఇచ్చామన్నారు. మహిళలకు 52 శాతం అవకాశం కల్పించామన్నారు. ఓసీలకు 42 శాతం పదలిచ్చామని

తరువాయి 2లో..

## కరోనా కష్ట కాలంలో కూడా ప్రజలను ఆదుకున్నాం

### ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



అమరావతి: టీడీపీ హయాంలో విచ్చలవిడిగా అప్పులు చేసి ప్రతిపక్ష నేతలు ఇప్పుడు ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ధ్వజమెత్తారు. కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వ రాబడులు భారీగా తగ్గినా, మహమ్మారి కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7,130.19 కోట్ల పైగా ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థలు కుదేలుకావడంతో అన్ని రాష్ట్రాలు, దేశాలు అప్పులు చేస్తున్నాయని తెలిపారు. పరిమితికి లోబడే అప్పులు చేస్తున్నాం తప్ప పరిమితికి మించి కాదని చెప్పారు. చదువే పిల్లలకి అతి పెద్ద ఆస్తి అంటూ రూ.25,914.13 కోట్లు, అవ్వాతాతలకు ఇంటి ఇంటికి రూ.37,461.89 కోట్ల పెన్షన్లు పంపిణీ, అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత.. ఇలా కరోనా కష్టకాలంలో కూడా ప్రజలను ఆదుకున్నామన్నారు. అయితే అవాస్త వాలు, అసంబద్ధ ప్రచారాలతో ఒక వ్యూహం ప్రకారం టీడీపీ విషప్రచారం చేస్తోందని మంత్రి బుగ్గన మండిపడ్డారు.

## అన్ని రకాల భూములను సర్వే చేస్తాం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అమరావతి: వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు-భూరక్ష సర్వేను 2023 మార్చి నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అన్ని రకాల భూములను సర్వే చేస్తామని ఆయన తెలిపారు. భూతగాదాలు, ఇనాం భూముల సమస్యను పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయ తీరాజ్, మున్సిపల్ శాఖల పర్యవేక్షణలోనే సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి వెల్లడిం చారు.

# సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కురసాల కన్నబాబు




విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు సంక్షేమం కోసం పలు అభివృద్ధి ఫథకాలను అమలు చేస్తున్నదని వాటిని సక్రమంగా అమలు చేయాల్సిన భాద్యత అధికారులదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్ చార్జిమంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. శనివారం వి ఎం . ఆర్ డి ఎ చిల్డ్రన్ ఎరినాలో జిల్లా లో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జి.వి.ఎం .సి, వి.ఎం .ఆర్ డి ఎ లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇరిగేషన్, ఆరోగ్యం, నాడు - నేడు పనులు ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన, సచివాల యాలు, ఆర్.బి.కె.లు, డిజిటల్ లైబ్రేరీలు, అంగన్వాడీ భవన నిర్మాణాల పనులు, వై ఎస్ ఆర్ అర్బన్, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, మెడికల్ కాలేజీలు, పి.హెచ్ సిలు, సి.హెచ్.సిలు, వ్యవసాయ మరియు అనుబంధశాఖలలో నూతన ప్రాజెక్టుల వివరాలు, గృహనిర్మా ణాల పనులు, పరిశ్రమలలో నూతన మెగా ప్రాజెక్టులు తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, రాజ్య సభ సభ్యులు విజయ సాయిరెడ్డి, జిల్లా కలెక్టర్ .డా.ఎ.మల్లిఖార్జున, పార్లమెంటుసభ్యులుబి.సత్యవతి, ఎం.వి.వి.సత్య న్నారాయణ , ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, నగర మేయర్

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1,502 కరోనా కేసులు

అమరావతి: మహమ్మారి కరోనా వైరస్ ఉధృతి ఆంధ్రప్రదేశ్‌లో క్రమంగా తగ్గుముఖం పడుతోంది. తాజాగా 1,502 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి.

24 గంటల్లో 63,717 కరోనా పరీక్షలు చేశారు. 24 గంటల్లో 1,525 మంది కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన మొత్తం కరోనా పరీక్షలు 2,68,73,491. కాగా కొత్తగా 16 మంది కరోనా వైరస్‌తో బాధపడుతూ మృతి చెందారు.

ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య 19,90,916 ఉండగా, ప్రస్తుతం 14,883 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## కోవిడ్ సమయంలో తలెత్తే మానసిక సమస్యలపై దృష్టి

### ఇండియన్ సైక్రియాటిక్ సొసైటి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్



సాగర్‌నగర్ : కోవిడ్ సమయంలో శారీరక ఇబ్బందులతో పాటు ప్రజల మానసిక స్థితిగతులలోను గణనీయమైన మార్పులు సంభవించాయని వాటిని ఎదుర్కొనడానికి మానసిక నిపుణులు అండగా నిలిచి ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని ఇండియన్ సైక్రియాటిక్ సొసైటి అంధ్రప్రదేశ్ శాఖ నూతన అధ్యక్షుడు డాక్టర్ వై.సంజయ్ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) సైక్రియాట్రి విభాగం ఆతిధ్యలో జరుగుతున్న 41వ వార్షిక సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో శనివారం ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. కరోనా బారిన పడి సామాజిక దూరాన్ని పాటించాల్సి రావడం, ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలు పలువురు రోగులలో ఆత్మహత్యకు ప్రేరేపించాయని ఆయన పేర్కొన్నారు. పెద్దవారితో పాటు చిన్న పిల్లలు, కౌమార దశలో ఉన్నవారు సహితం ఎక్కువ సమయం ఇంటర్‌నెట్, మొబైల్ స్క్రీన్‌లకు పరిమితం కావడం వారిలో స్వభావ పరమైన మార్పులు తీసుకువచ్చిందని ముఖ్యంగా నిద్రలేమి, కుటుంబంలో సంబంధాలపై ప్రభావం చూపిందన్నారు. సమాజంలో కోవిడ్ ప్రభావంపై మరింతగా అధ్యయనం జరిపి ప్రజలకు సైక్రియాటిస్ట్‌లు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇండియన్ సైక్రియాటిక్ సొసైటి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎన్.రాజు మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఎదురవుతున్న మానసిక సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత సైక్రియాటిస్ట్‌లపై ఉందని పేర్కొన్నారు. దేశంలోని అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యలో సైక్రియాట్రిని ఒక అంశంగా మొదటి ఏడాది నుంచే బోధించాల్సిందన్నారు. దేశంలో ప్రస్తుతం 13 వేల మంది మానసిక నిపుణులు ఉన్నారని వీరిలో అధిక శాతం దక్షిణ భారత దేశంలోనే ఉన్నారని తెలిపారు. వీరికి తరుచు శిక్షణ కార్యక్రమాలను ఇండియన్ సైక్రియాటిక్ సొసైటి నిర్వహిస్తోందని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం స్థిరంగా ఉన్నప్పుడే ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం జరుగుతోందన్నారు.

ఇండియన్ సైక్రియాటిక్ సొసైటి అంధ్రప్రదేశ్ శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.రమేష్ బాబు మాట్లాడుతూ మత్తుమందులకు బానిస అయిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేలా రాష్ట్రంలోని మానసిక నిపుణులు స్వచ్ఛంధ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. వారంలో ఒకసారి క్షేత్ర అధ్యయనాలకు ప్రజలలో మానసిక ఆరోగ్యంపై సామాజిక అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డాక్టర్ కె.రామకృష్ణం, డాక్టర్ అచ్చుతరావు, డాక్టర్ ఎమ్.విజయ్‌గోపాల్ పాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు, గీతం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్.శ్రీకృష్ణ, సహాయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కె.రామకృష్ణం, డాక్టర్ అచ్చుతరావు, డాక్టర్ ఎమ్.విజయ్‌గోపాల్ హాజరయ్యారు. రెండురోజులు పాటు జరిగే ఈ సమావేశాలలో నిపుణులు వివిధ మానసిక సమస్యలపై చర్చించనున్నారు.







## విశాఖ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.కె.రాజు



విశాఖపట్నం : విశాఖ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా కే కే రాజు ని నియమిస్తున్నట్టు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు జిల్లా బాక్సింగ్ ప్రతినిధుల సమక్షంలో ప్రకటించారు. మధురవాడ లో జరిగిన రాష్ట్ర సీనియర్ పురుషుల బాక్సింగ్ పోటీలు చివరిరోజైన నాడు విశాఖపట్నం ఎంపీ ఎం వి వి సత్యనారాయణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత శ్వెంకటేశ్వర రావు, అర్జున అవార్డు గ్రహీత జయరామ్ మరియు జిల్లా బాక్సింగ్ ప్రతినిధుల సమక్షంలో ఎన్నుకోబడ్డారు.

అనంతరం జిల్లాల్లో ఉన్న వివిధ బాక్సింగ్ క్లబ్బులు ప్రతినిధులు కే కే రాజు గారిని ఘనంగా సన్మానం చేసినాయి.

ఈ యొక్క కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ స్టేట్ సెక్రటరీ బి లక్ష్మణ్ దేవ్ మరియు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు డి రామకృష్ణారెడ్డి అప్పన్న రెడ్డి, మామిడి శ్రీనివాసు, నీలి రవి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పీలా మాధవి

- అభినందనలు తెలిపిన మళ్ళా



ములగాడ: రాష్ట్ర విద్యా సంక్షేమ మూలిక సదుపాయాలు అభివృధి సంస్థ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ఆశీస్సులు తో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు అయిన వైకాపా సీనియర్ నాయకులు పీలా అనంత్ సతీమణి మాధవి కి పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ శ్రేణులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు. శనివారం సీతమ్మదార లోని మళ్ళా క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాలు అభివృధి సంస్థ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ని రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు అయిన వైకాపా సీనియర్ నాయకులు పీలా అనంత్ సతీమణి మాధవి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఆమె కు మళ్ళా అభినందనలు తెలియజేసారు. భాద్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## రైతు బజారు ఏర్పాటు చేయాలని వినతి



గాజువాక : 87వ వార్డ్ వడ్లపూడి నిర్వాసిత కాలనీ లో కొత్తగా నిర్మిస్తున్న కణితి ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాన్ని వేగంగా పూర్తి చేసే విధంగా చూడాలని, అలాగే 87వ వార్డ్ లో ఈ సేవ కేంద్రం, గ్రౌండ్ పక్కన ఉన్న మర్కెట్ లో రైతు బజార్ ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కి వార్డ్ వైకాపా సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ లో రైతు బజారు లేక స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేద్రాన్ని త్వరతిగతిన పూర్తి చేసి స్థానికులకు అందు బాటులోకి తీసుకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందజేశామని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దుపు దామోదర్ రావు, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు,బొండా గోవింద రాజులు ప్రగడ శ్రీనివాస్, మార్పు గోవింద్ గిరాడ అప్పన్న, ప్రగడ రాము, గాలి ఆనంద్, దాసరి అప్పడు, ప్రగడ శంకర రావు, గొంట్ల శ్రీను, జాజులు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి పీహెచ్‌సీ పరిధిలో 28 డెంగ్యూ కేసులు నమోదు

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 28 డెంగ్యూ కేసులు నమోదు కావడంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున ఆదేశాల మేరకు శనివారం మండలంలోని రైవాడ, దేవరాపల్లి, తెనుగుపూడి గ్రామాలలో జిల్లా వైద్య సర్వైలెన్స్ అధికారి డి. భాస్కరరావు, జిల్లా మలేరియా అధికారి వై. మణి ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## స్టేడియం పనులు వేగవంతం చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం : స్టేడియం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ డిఎస్ డిఓను ఆదేశించారు. పాత్రునివలసలో 33 ఎకరాలలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ స్టేడియం, శాంతినగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్నింగ్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కావలసిన పరకరాలు ఏర్పాటు చేయాలన్నారు. శాంతినగర్ కాలనీలో స్కేటింగ్, టెన్నీస్ కోర్టు, స్విమ్మింగ్ పూల్ పనులను నిర్మాణానికి కేటాయించిన స్థలంను ఆయన పరిశీలించారు. బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ షిప్ సాధించిన వారిని ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో సివిల్ సర్వీసెస్ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన బ్యాట్మింటన్ ఆడారు. ఈ పర్యటనలో జెసి-3 ఆర్ శ్రీరాములునాయుడు, ఆర్డిఓ ఐ. కిషోర్, డిఎస్ డిఓ శ్రీనివాసరావు, తహసిల్ధార్ వెంకటరావు, పాత్రునివలస సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది రక్తదానం

### డివిజనల్ మేనేజర్ జి.వరలక్ష్మి



శ్రీకాకుళం : రక్తదానం ప్రాణ దానమని ఆర్.టి.సి. డివిజనల్ మేనేజర్ జి. వరలక్ష్మి పేర్కొన్నారు. ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద గల డిస్పెన్సరీలో ఆర్.టి.సి. సిబ్బంది రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎంతో ఇబ్బంది పడ్డామని, రక్తదాతలు ఎవరూ ముందుకు రాలేకపోయినట్లు వివరించారు. శ్రీకాకుళం-2 డిపో, పాలకొండ, టెక్కలి, తదితర డిపోలలో రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ పిలుపు మేరకు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కోవిడ్ సమయంలో రక్తం కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, రక్తదాతలు ఎవరూ ముందుకు రాలేకపోయారని, శుక్రవారం(నిన్న) పాలకొండ డివిజన్ లో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జెసి సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 409 మంది వరకు రెవెన్యూ ఉద్యోగులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఎపిఎస్ఆర్టిసి, ప్రాంతీయ మేనేజర్, డిపో మేనేజర్ లు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వైరల్ ఫీవర్లు అధికంగా ఉన్న ఈ కాలంలో ప్లేట్ లెట్స్ ఎక్కువగా అవసరం అవుతుందని, మరింత మంది ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలి




జి.హరివెంకటకుమారి, వి.ఎం.ఆర్.డి.ఎ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల, వి.ఎం .ఆర్ .డి.ఎ. కమిషనర్ రమణారెడ్డి, జి.వి.ఎం .సి కమిషనర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, శాసన సభ్యులు గొల్లబాబురావు, కన్నబాబురాజు, తిప్పల నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ , గుడివాడ అమర్ నాద్, అధీప్ రాజు, కె.భాగ్యలక్ష్మి, వాసుపల్లి గణేష్ కుమార్, పలు కార్పొరేషన్ల చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరైయారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా వరకు కోవిడ్ ఉదృతి తగ్గిందని ఇక అభివృద్ధి సంక్షేమ పథకాలపై అధికారులు దృష్టి పెట్టి పనులను వేగవంతం చేయాలన్నారు. మన ముఖ్యమంత్రి విశాఖపట్నానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పలు కార్పొరేషనులకు చైర్మన్ లను ఏర్పాటు చేసారన్నారు. సంబందిత చైర్మన్ లు వారికి అప్పగించిన కార్పొరేషన్ల అభివృద్ధికి పాటు పడాలన్నారు. కొండవాలు ప్రాంతాలు, డ్రైనేజి కాలువలకు రిటైనింగ్ వాల్సు పనులకు సంబందించి జోనల్ కమిషనర్లు, కార్పోరేటర్లతో చర్చించి పనులను చేపట్టాలన్నారు. వార్డు సెక్రటేరియట్ సిబ్బంది సక్రమంగా పని చేయటం లేదని పిర్యాదులు అందుతున్నాయన్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది సంక్షేమ పథకాల డేటా పై అవగాహన కలిగి ఉండాలని , రిజిష్టరు ను మెయింటైన్ చేయాలన్నారు. ఇంజనీరింగు అధికారులు సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది చేస్తున్న ఫిర్యాదులను పరిశీలించాలన్నారు. 100 గజాల లోపు స్థలాలలో ఇళ్లు నిర్మించుకుంటున్న పేదవాళ్ల ఇళ్లను పడగొట్టి ఇబ్బంది పెట్టవద్దని వారికి తగు న్యాయం చేయాల్సిందిగా కమిషనర్ కు సూచించారు. మురికి వాడలలో నివసిస్తున్న వారికి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలను చేపట్టి మురికివాడల రహిత ప్రాంతాలగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నాదన్నారు.



***రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలకు తప్పని సరిగా ప్రొటోకాల్ నిబందనలను పాటించాలని, కార్పోరేటర్లు, నియోజక వర్గ ప్రజా ప్రతినిధులను నిర్లక్ష్యం చేయకుండా అహ్వానించాలన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవల్సిందిగా కలెక్టర్ కు స్పష్టం చేశారు. జి.వి.ఎం .సి పరిధిలో ఉండే షాపుల అద్దెలకు సంబందించి ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన తదిపరి తగు చర్యలు తీసుకోవల్సిందిగా జి.వి.ఎం .సి కమిషనర్ కు సూచించారు. అదే విదంగా షాపుల లీజులను సంబందించి కార్పోరేటర్లతో సబ్ కమిటి వేసి నివేదిక వచ్చిన తరువాత కౌన్సిల్ లో 15 రోజుల్లో చర్చించి ముందుకు వెళ్లాల్సిందిగా తెలిపారు.***



రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇళ్ల లేని ప్రతి నిరుపేదకు గృహ నిర్మాణాలను అందజేస్తూ వారికి మౌళిక వసతులను కల్పిస్తున్నారన్నారు. మధురవాడ ప్రాంతంలో వీధిలైట్లు, త్రాగునీరు, శానిటేషన్ సమస్య అధికంగా ఉందని సమస్యలను పరిష్కరించాల్సిందిగా జి.వి.ఎం .సి కమిషనర్ కు ఆదేశించారు. జి.వి.ఎం.సి లో జరుగుతున్న ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు సంబందించి కమిషనర్ జి.సృజన పవర్ పాయింట్ ప్రజెన్టేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. అనంతరం వి.ఎం .ఆర్ .డి.ఎ., కమిషనర్ ఎన్ .ఎ. డి ప్లైఓవర్, సిరిపురం లో మల్టీ లెవెల్ కారు పార్కింగ్, మరియు కమర్షియల్ కాంప్లెక్స్, బీచ్ రోడ్డులో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం, టూరిజం కాంప్లెక్స్, కైలాసగిరిలో 380 ఎకరాలలో అభివృద్ధి పనులు, ఎన్ హెచ్ 16, అచ్చుతాపురం, చుక్కవానిపాలెం నుండి నాతయ్యపాలెం వరకు మాష్టర్ ప్లాన్ రోడ్డు కనెక్షన్ తదితర పనులను గూర్చి మంత్రులకు వివరించారు. కోవిడ్ ను ఎదుర్కోవడంలో రాష్ట్రం తీసుకున్న చర్యలకు ప్రత్యేక ప్రశంసలు లభించాయని మంత్రి కన్నబాబు తెలిపారు. కోవిడ్ మూడవ వేవ్ వచ్చినట్లయితే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా వుందని మంత్రి వెల్లడించారు. సంసిద్ధత, చేపట్టిన చర్యలను గూర్చి జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు వివరించారు. జిల్లాలో జివియంసి, అర్బన్ హెల్త్ సెంటర్లు, కెజిహెచ్ లలో కరోనా సమయంలో విధులను నిర్వహించిన తాత్కాలిక ఎఎన్ఎం, టెక్నీషియన్స్ తదతర వైద్య ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా విజయసాయి రెడ్డిని, మంత్రులను అభ్యర్థించగా వారికి ఉద్యోగ భద్రత కొరకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

## 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్ల నియామకం

తెలిపారు. బలహీన వర్గాలను ముందుకు తీసుకురావడమే సీఎం జగన్ లక్ష్యమని సజ్జల అన్నారు.

**బీసీలంటే చంద్రబాబుకు చులకన: మంత్రి వేణుగోపాల కృష్ణ**

బీసీలంటే చంద్రబాబుకు చులకన అని, వారిని ఓటు బ్యాంక్‌గానే చూశారని మంత్రి వేణుగోపాల కృష్ణ అన్నారు. బలహీన వర్గాలకు సీఎం జగన్ భరోసా కల్పించారన్నారు. సీఎంకు, సామాన్యుడికి మధ్యలో ఎవరూ లేరన్నారు.

మహిళలకు 52 శాతం పదవులు: సుచరిత

మహిళలకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారని హోంమంత్రి సుచరిత అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకంలో మహిళలకు 52 శాతం పదవులు ఇచ్చారన్నారు. 31 లక్షల ఇళ్ల పట్టాలన్నీ మహిళల పేరు మీదే ఇచ్చి వారి ప్రాధాన్యం ఏమిటో చెప్పారని సుచరిత అన్నారు.

ఎమ్మెల్యే మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ల నిమామకంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ.. కొంతమంది కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన దాన్ని పదవి అనుకోకుండా బాధ్యతలా పని చేయాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే వారి పట్ల మనమంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పేర్కొన్నారు.

## దేవాదాయ శాఖకు తితిదే మరింత చేయూత

ఇవ్వాల్సిన మొత్తాన్ని కూడా పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

నలుగురు అధికారిక సభ్యులతో ధార్మిక పరిషత్: నలుగురు అధికారిక సభ్యులతో ధార్మిక పరిషత్ విధులు నిర్వహించేలా మరో ఆర్డినెన్స్ జారీ చేశారు. నిబంధనల ప్రకారం ధార్మిక పరిషత్‌లో నలుగురు అధికారిక సభ్యులు, వివిధ రంగాలకు చెందిన 17 మంది అనధికార సభ్యులు ఉంటారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ధార్మిక పరిషత్ లేకపోవడంతో... అది నిర్వహించాల్సిన విధులకు అడ్డంకులు లేకుండా నలుగురు అధికార సభ్యులతో ఏర్పాటు చేసేలా ఈ ఆర్డినెన్స్ ఇచ్చారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి!....అప్కాసు ను రద్దు చేయాలి !!

- ఏపి మున్సిపల్ వర్క్స్ అండ్ ఎంప్లాయిస్ ఫేడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుబ్బారావు






ములగాడ: జివియంసి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు చేల్లించాలని ఏపి మున్సిపల్ వర్క్స్ అండ్ ఎంప్లాయిస్ ఫేడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుబ్బారావు ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.

జివియంసి కాంట్రాక్టు కార్మికుల పెండి సమస్యలు ,అప్కాస్ రద్దుచేసి పర్మినేంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మల్కాపురం జోన్ రెండవరోజు నిరసన కార్యక్రమం కోరమండల్ బస్ స్టాఫ్ వద్ద శనివారం జరిగిన నిరసన దీక్షలో ఏపి మున్సిపల్ వర్క్స్ అండ్ ఎంప్లాయిస్ ఫేడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హమీలను తుగ్గలోతోక్కారన్నారు. పర్మినెంట్ చేస్తానని చెప్పి అప్కాస్ లో విలినాం చేయడం దుర్మార్గం అన్నారు. 60సం. దాటి వారికివారి స్థానంలో కుటుంబానికి ఉపాధి కల్పించాలన్నారు. పెండిగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించకుంటె 16తర్వాత సమ్మేలోకి వెల్తామని అన్నారు. జివియంసి మల్కాపురం జోన్ గౌరవ అధ్యక్షులు ఆర్ .లక్ష్మణమూర్తి మాట్లాడుతు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వన్ని డింమాండ్ చేసారు. హెల్త్ అల్వేన్సు సం.రాలు తరబడి చెల్లించకుండా ఇఎస్ఐ,పియఫ్ ,సోమ్ము కార్మికుల ఖాతలో జమచేయకపోవడం వలన వైద్యసదుపాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పెండింగ్ సమస్యలు పర్కించాలని ఈనెల 8వతేదిన జివియంసి మెయిన్ ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో కార్మికులంతా పాల్గోనాలని పిలుపునిచ్చారు. జివియంసి జోన్ నాయుకులు టి .అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన దీక్ష లో సిఐటియు మల్కాపురంజోన్ కార్యదర్శి పి. పైడిరాజు.సిఐటియు జివియంసి కాంట్రాక్టు వర్క్స్ యూనియన్ నాయుకులు బి.రాంబాబు ,కె.రమణ ,బి.సూరిబాబు, ఆదినారాయణ, తిరుపతిరావు, ధనాల .రాము, యన్ .దేవి,లక్ష్మి,శ్యామల,మణి, ప్యాకేజి కార్మికులు తదితర్లు పాల్గోన్నారు.

## సుందరపు శ్రీనువాస్ సొంత నిధులతో పారిశుధ్య కార్మికులకు కాయగూరలు పంపిణీ



పరవాడ : దివంగత మహానేత, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భముగా 79వ వార్డ్ వైసీపీ యూత్ లీడర్, వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి, మాతృమూర్తి కన్స ట్రక్షన్స్ అధినేత సుందరపు శ్రీనువాస్ సొంత నిధులుతో లంకెలపాలెం గ్రామం లో నిత్యం గ్రామాన్ని పరిశుభ్రత ఉంచే పారిశుధ్య కార్మికులకు, స్టాఫ్ కి కాయగూరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి పేదవాడు గుండెల్లో చెర గని ముద్ర వేసుకున్నారని అన్నారు.

## 48వ వార్డు లో జోనల్ కమిషనర్ పర్యటన



కంచరపాలెం : జివియంసి 48వ వార్డు లో జోన్-5 కమిషనర్ మల్లయ్య నాయుడు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు శనివారం పర్యటించారు. ఈ మేరకు జైభారత్ నగర్ లో పర్యటించి పరిశరాల శుభ్రతపై ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో బాగంగా జీవీఎంసీ బయోలాజిస్ట్ దొర డెంగ్యూ, మలేరియా అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో...

శానేటరి ఇనస్పెక్టర్ రామకృష్ణ, మలేరియా ఇనస్పెక్టర్ సుధాకర్, స్పెషల్ ఆఫీసర్ శంకర్ రావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్టెలపాడు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి



చీడిపాలెం సర్పంచ్ పడాల రమేష్

కొయ్యూరు : ఇటీవల కురిసిన వర్షానికి కొయ్యూరు మండలంలోని మారుమూల పంచాయతీ యు.చీడిపాలెంలోని తూర్పు, విశాఖ సరిహద్దు ప్రాంతం గొట్టెలపాడు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీని కారణంగా పంచాయతీలోని దాదాపుగా 20 గ్రామాల ప్రజలు రాకపోకలు విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీడిపాలెం నుండి గర్భవతులు, చంటి పిల్లలు, వృద్దులు బయట పెద్ద హాస్పిటల్స్కి వెళ్ళాలంటే ఈ వాగు దాటాల్సిందే. అత్యవసర పరిస్థితిలో బయటకు రాలేక, గ్రామంలో ఉండలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకు తున్నారు. తరాలు మారుతున్న, మా తల రాతలు మారటంలేదని గిరిజనులు ఈ ప్రాంతీయులు వ్యక్తం చేస్తున్నారు గత సంవత్సరం కూడా ఈ వాగులో ఒక గిరిజనుడు, అలాగే మూడు టూవీలర్ బైకులు కొట్టుకు పోయాయి. ప్రతి సంవత్సరం ఇలాంటి దారుణ పరిస్థితులనే ఎదుర్కొంటున్నారు. ఈ వాగుపై బిడ్జి నిర్మాణం కొరకు గతంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి పార్లమెంట్లో ప్రస్తావించడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే, ఎంపీ చొరవ తీసు కొని ఈ వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి మా కష్టా లను తీర్చాలని, అలాగే పలకజీడి, ఈదులబంద మధ్యలో, పలకజీడి, గంగవరం మధ్యలో ఈ రెండు బిడ్జీలు కూడా మంజూరు చేసి నిర్మిం చాలని యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్, గ్రామస్థులు కోరుతున్నారు.

## హిందు వ్యతిరేక విధానాలే మీ అజెండానా



నగిశెట్టి గంగబాబు

మాకవరపాలెం : ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహన్రెడ్డి హిందు వ్యతిరేక విధానాలే మీ అజెండానా అని బిజెపి పార్టీ అనకాపల్లి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ నగిశెట్టి గంగబాబు ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోవిడ్ నిబంధనల ముసుగులో వినా యకచవితి వేడుకలను నిషేధిం చడం, హిందువుల మనో భావాలను దెబ్బతీయడమేనన్నారు. అధికార పార్టీ నేతల కార్పొరేషన్ పదవులకు సంబంధించిన వేడుకలకు, ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలకు, అధికార పార్టీ నాయకుల ర్యాలీలకు, సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ సమా వేశానికి, ఊరేగిం పులకు, సన్మా నాలకు లేని కరోనా నిబం ధనలు హిందు వులు ఎంతగానో భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినా యక చవితి వేడుకలకు మాత్రం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి కైనా ఈ అనుచిత నిర్ణయాన్ని మార్చుకొని రాష్ట్రంలో వినాయక చవితి వేడుకలకు అనుమతి ఇవ్వాలన్నారు.

## ఏపి హిందీ ప్రచార సభ ప్రచారక్ లను ఆయా పాఠశాల పోస్టింగ్లపై ఉత్తర్వులు అందజేత



పాడేరు : స్థానిక ఐటిడిఎ కార్యాలయం నందు డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, ఎల్.అప్పారావు, ఐటిడిఎ ద్వారా ఏపి హిందీ ప్రచార సభ ప్రచారక్ లను ఆయా పాఠశాల పోస్టింగ్ లపై ఉత్తర్వులను అందించారు.ఏపి హిందీ ప్రచార సభ ఆధ్వ ర్యంలో ఈ ఏడాది అక్టోబర్ మరియు ఏప్రిల్ నెలల్లో హిందీ పరీక్షలను నిర్వ హించటం జరుగు తుందని, గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు, హిందీ పరీక్ష కేంద్రాలు మంజూరు చేసినటువంటి పాఠశాలల నందు, హిందీ పరీక్షలు నగరి బోధ్ నుండి హిందీ విద్వాన్ వరకు చేర వచ్చునని,హిందీ ప్రచార సభ కన్వీనర్ ఐటిడిఎ, పాడేరు సెట్టి సూరిబాబు తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాల కృష్ణ రోణంకి చేతుల మీదుగా ప్రచారక్ ల నియామక పత్రాలు అందించారు.

## చిట్టివలస లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

భీమునిపట్నం : చిట్టివలస లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలనీ భీమిలి మండలం లో కేంద్రంగా ఉన్న చిట్టివలస జెడ్పీటీసీ హై స్కూల్ అప్ గ్రేడ్ జూనియర్ కాలేజీ గా చేయాలని డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్ వర్మ కెవిపిఎస్ నాయకులు సోమ్ వెంకట్ భాగం లక్ష్మి ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ డిమాండ్ చేశారు దీనిపై త్వరలోనే సంతకాల సేకరణ చేపడతామని తెలిపారు. ప్రభుత్వం మంత్రి జూనియర్ కాలేజీ కోసం కృషి చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం జియో ట్యాగింగ్



జియోట్యాగింగ్ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం లబ్ధిదారులకు హౌసింగ్ అధి కారులు, ఇంజనీరింగ్ సిబ్బంది కలిసి జియోట్యాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి నాయుడు, ఉప సర్పంచ్ వరహాలబాబు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 5న కళాభారతిలో ఘంటసాల, సుశీల యుగళ గీతాలు

విశాఖపట్నం : శివ సాయి సినీ సంగీత సంస్థ, ఢిల్లీ తెలుగు అకాడమీ సౌజ న్యంతో సెప్టెంబర్ 5 తేదీన కళాభారతి ఆడిటోరి యంలో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు వి ఎం గోపాల రావు తెలిపారు. శివ సాయి నవరాగాలు పేరిట నిర్వహిస్తున్న ఈ సినీ సంగీత విభావరి కి ఆత్మీయ అతిథి గా ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ బిజెపి నాయకులు సన్ మూర్తి, సంఘసేవకురాలు విజయ రమణి, పాల్గొంటారని పేర్కొ న్నారు. ప్రముఖ గాయనీ గాయకులు ఘంటసాల, పి సుశీల గీతాలు మూడు గంటల పాటు నిర్విరామంగా ఆలపించ నన్నారని వెల్లడించారు. వెన్నెల్లో వేడి ఎలానో.. వేడిమిలో చల్ల నేలనో .. అంటూ నగరానికి చెందిన గాయనీ గాయకులు ఆల పిస్తారని తెలిపారు. వి బంగారు రాజు, మహమ్మద్ ఖాన్, గోపాల రావు, యాదగిరి రెడ్డి, పివి రమణ, రైల్వే రమణ, ఆచారి, పార్ధ సారధి, శశి రాణి, ఉమాప్రియ, భాగ్యలక్ష్మి, నీలిమ రాణి, జాస్మిన్, కామేశ్వరి, శ్రీదేవి, ఆశా మధు, రమేష్, లక్ష్మణ రావు తదితరులు దాదాపు 30 గీతాలతో అలరిస్తారని తెలిపారు. సంగీత ప్రియులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## నూరెళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మోదకొండమ్మ అమ్మవారి గుడి లో చింతకాయల అయ్యన్న పేరు మీద ప్రత్యేక పూజలు

### అనంతరం కేక్ కట్ చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : తెలుగుదేశం పార్టీ సీనీయర్ నాయ కులు మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టిన రోజు సందర్భంగా శనివారం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని అలాగే భవిష్యత్తులో ఎన్నెన్నో పదవులు అవరోధిం చలని పాడేరు శ్రీ మోధకొండమ్మ అమ్మవారిని చింత కాయల అయ్యన్నపాత్రుడు పేరు మీద పూజలు చేయించి ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని కొరుకునారు పుట్టిన రోజు కేక్ కట్ చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు,స్ చిట్టి బాబు,రాబి రాము, హుకుంపేట జెడ్పీటీసీ అభ్యర్థి సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, పెదబయలు మాజీ జెడ్పీటీసీ ప్రేమాకర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాంజీ ప్రసాద్ టీడీపీ నాయకులు బొడ్డ శ్యామ్, సోమిలి లక్ష్మాయ్య, అనిల్, శంకర్, రాము తది తరులు పాల్గొన్నారు.

## రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కోవిడ్ టీకా క్యాంపు




భీమునిపట్నం : భీమునిపట్నం మండలం దాకమర్రి లో ఉన్న రఘు ఇంజనీరింగ్ కళా శాలలో భీమిలి అర్బన్ హెల్త్ సెంటర్, కాలేజీ ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి సంయుక్తంగా శనివారం ఉచిత కోవిడ్ టీకా క్యాంపు నిర్వహిం చారని ప్లేస్ మెంట్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. కాలేజీలో విద్యార్థులు కు తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అందరికీ టీకాలు వేయించాలనే ఉద్దేశ్యంతో కాలేజీ యాజ మాన్యం సహకారం తో ఈ కార్యక్రమం జరిపి నట్లు అన్నారు. అర్హులైన సుమారు 698మంది విద్యార్థులు కు టీకాలు వేసారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో

అర్బన్ హెల్త్ సెంటర్ డా. సిద్దార్థ,మెటర్నటీ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, కె.బాబు, ఆర్ తేజ, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సభను విజయవంతం చేయాలి



- దేవరాపల్లి కాంట్రాక్టర్ ఉద్యోగులు ప్రకార్డుల ప్రదర్శన

దేవరాపల్లి : కాంట్రాక్టర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇప్పించాలని విశాఖ మహా నగరంలో ఆదివారం జరుగు సభను విజయవంతం చేయాలని శనివారం మండలంలో పనిచేస్తున్న సి ఆర్ పి ఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంటెంట్, మెసేజెన్ అందరూ కలిసి సమగ్ర శిక్షణ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులంతా ఆదివారం జరిగే సభను విజయవంతం చేయాలని వారు ప్రకార్డు లతో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎకౌం టెంట్ శ్రీను, డేటా ఎంట్రీ ఆపరేటర్ సిహెచ్. రమేష్, సీఆర్పీలు ఏ ఈశ్వరరావు, రమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శని త్రయోదశి సందర్భంగా భక్తులు శనీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరులోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి శివాలయంలో శని త్రయోదశి సందర్భంగా భక్తులు శనీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేయించు కున్నారు. ఈ ఆలయానికి ప్రత్యేక ప్రాముఖ్యత కలదు. విశాఖ, తూర్పుగోదావరి జిల్లా నుంచి భక్తులు ఎప్పటికప్పుడు ఆలయానికి చేరుకుని శివునికి దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని వీరి ప్రగాఢ నమ్మకం. పండితులు నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించారు.

## విద్యుత్ షాక్ తో చిన్నారి మృతి

పాడేరు : మండలంలోని పాడేరు గ్రామ పంచాయతీ పాత పాడేరు గ్రామానికి చెందిన కిల్లు ఉగాది నాయుడు దంపతులు చెందిన కుమార్తె కిల్లు వాసవి (8) శనివారం ఉదయం తన ఇంటి వద్ద విద్యుత్ షాక్ తగిలి,అపస్మారక స్థితిలో చేరుకోవడంతో...

వైద్య సేవలు కోసం హుటాహుటిన స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందారు.చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు పెట్టారు.

## సింహాచలం ఈఓ ని సస్పెండ్ చేయాలంటూ విశాఖ టీడీపీ పార్లమెంటరీ కమిటీ ఆందోళన



సింహాచలం : సింహాచలం దేవస్థానం ఈ ఓ సూర్యకళ తీరును నిరశిస్తూ విశాఖ టీడీపీ పార్లమెంటరీ కమిటీ సభ్యులు తొలిపావంచ వద్దఆందోళన చేపట్టారు. ఈ సంధ్బంగా నాయకులు మాట్లాడుతూ వరుస తప్పిదాలను చేస్తూ ఆలయ ప్రతిష్ట కు భంగం కలిగిస్తున్నారని భక్తులు మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు హిందూ సంప్రదాయాలను మనోభావాలను అపహాస్యం చేస్తున్నారని ఆలయ అనువంశిక ధర్మకర్త కు వకలా విజయసాయి రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతమా అంటూ మండి పడ్డారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ఈ ఓ ను తక్షణం సస్పెండ్ చేయాలని టీడీపీ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా సింహాచలం మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు విశాఖ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ వార్డు అధ్యక్షుడు పీ వీ నరసింహం రాపర్తి కన్నా సతివాడ శంకర్ రావు పంచధార్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లిషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

# మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం

### - జీవిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు



విశాఖపట్నం : మహా విశాఖ నగరంలో జరుపుకోనున్న వినాయక చతుర్థి నాడు ప్రజలందరూ తమ తమ ఇళ్లల్లో మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు అన్నారు. శనివారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన ఆదేశాల మేరకు, జివిఎంసి యొక్క సస్టైనబుల్ అండ్ రెసిలియెన్స్ యూనిట్(ఎస్.ఆర్.యు.) టీం, గ్రీన్ క్లైమేట్ టీం సంయుక్తంగా నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయు కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ.., వినాయక చతుర్థి నాడు నగరంలో ప్రజలందరూ మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఇంటిలో పూజానంతరం మట్టి వినాయక ప్రతిమలను ఒక తొట్టెలో నిమజ్జనం చేయాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, థర్మోకోల్, ప్లాస్టిక్ తో తయారుచేసిన, రంగు, రసాయనాలు పూసిన వినాయక ప్రతిమలకు స్వస్తి పలకాలని అన్నారు. వీటి వలన నగరంలో వ్యర్థాలు పేరుకుపోయి, కాలుష్యం పెరిగి, పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. అలాగే సముద్రజలాల్లో,

నదీజలాల్లో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వలన వ్యర్థాలు పేరుకు పోయి, జలాలు కలుషితమై, జల రాశులు నాశనమవుతాయన్నారు. అనంతరం, వివిధ ఆకృతులతో మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసిన గ్రీన్ క్లైమేట్ టీమ్, జివిఎంసి-ఎస్.ఆర్.యు టీం సభ్యులను అదనపు కమిషనర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ప్రతినిధి జె.వి.రత్నం, జివిఎంసి-ఎస్.ఆర్.యు. టీం మెంబర్లు, కోవిడ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.వి.మురళీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం :- పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారం 2వ జోన్ 11వ వార్డు పరిధిలో తోటగరువు సామాజిక భవనంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. గర్భిణీలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లిబిడ్డలు ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారమైన చిరుధాన్యాలు, ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు మొదలైనవి తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమయం

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : మార్గశిర ; తిథి : త్రయోదశి ఉ.6.51; ఆశ్లేష రా.6.10; వ.ఉ.6.31 ల 8.10.

ఆదివారం 05-09-2021

**మేషం** : వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. **మిథునం** : ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగా నైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి. **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అనుకూలం. **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి.



# జెఎన్‌టియుకె రిజిస్ట్రార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ శ్రేణులు

కాకినాడ : రాష్ట్రంలోనే ప్రముఖ విశ్వ విద్యాలయంగా పేరొందిన కాకినాడ జె ఎన్ టి యూ కెకు నూతన రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుమలతను ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ,రాష్ట్ర,జిల్లా శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా కామిరెడ్డి లలితాదేవి మాట్లాడుతూ జె ఎన్ టి యు కె వంటి ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయనికి మహిళా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించడంతమకు సంతోషాన్నిచ్చిందన్నారు.ఎల్లే.అన్వేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్త్రీలకు కల్పించిన హక్కుల ఫలితాలే స్త్రీలకు ఇటువంటి ఉన్నత పదవులు అధిరోహించడానికి దోహదపడుతుందని,జె ఎన్ టి యూ కె రిజిస్ట్రార్‌గా సుమలత బాధ్యతలు స్వీకరించడం ఆనందకరం అని అభిప్రయపడ్డారు.రిజిస్ట్రార్ ఎల్.సుమలత మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

# లలితా సహస్రనామం



లలితా సహస్రనామ స్తోత్రం వ్యాస ప్రోక్తం కాదు. అది సాక్షాత్తు లలితాదేవి యొక్క అనుగ్రహం చేత ఆమె యొక్క ఆజ్ఞ చేత వశిన్యాది దేవతలు పలికితే ఈ స్తోత్రం ప్రచారం లోకి వచ్చింది. ఈ నామాలని ఎవరు అనుసంధానం చేస్తారో ఎవరు ప్రతిరోజు ఈ లలిత సహస్ర స్తోత్రాన్ని చదువుతూ ఉంటారో వారి యందు నాకు ప్రీతీ కలిగి వారికి సంబంధించిన సమస్త యోగక్షేమాలను తానే స్వయంగా విచారణ చేస్తాను అని అమ్మవారు ఆనాడు ప్రతిన పూనింది. కాబట్టి కలియుగంలో మనకి లలిత సహస్రనామం వంటి సహస్రనామ స్తోత్రం లభించడం కేవలం భగవంతుని యొక్క నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణం తప్ప అన్యము కాదు. ఇది తల్లి యొక్క పూర్ణానుగ్రహముగా మనకు అందినటువంటి స్తోత్రం. నామము అంటే పేరు. లలితా సహస్రనామ స్తోత్రము అని ఒక మాట అంటున్నాం.....కానీ బాహ్యంలో అది రహస్య నామా స్తోత్రం అనే విషయాన్ని కాసేపు పక్కన పెట్టండి. లలితా సహస్రనామ స్తోత్రం అని అవసరం అవతుందా!!! ఆవిడ పేరు లలిత అయతే ఆవిడని సహస్రము అంటే అనంతము అని పేరు. అనంతము అంటే లెక్కపెట్టలేనన్ని. సహస్ర శీర్ష వాదనా సహస్రాక్షీ సహస్రపాత్ అంటే ఖచ్చితంగా లెక్కపెట్టడానికి 1000 తలకాయలు ఉన్నది అని కాదు దాని అర్థం. అనంతమైన తలలు కలిగినది అని. అనంతమైన నామములు ఎందుకు ఉండాలి?? ఒక రూపం ఏర్పడితే ఆ రూపాన్ని గుర్తుపట్టి పిలవడానికి ఒక నామం అవసరం.

**మనసుతో పలకాలి:** భగవంతుడు/భగవతి ఒక సాకారమును దాల్చింది. అది దేవతల అదృష్టం, దేవతల వలన మనం పొందిన అదృ ష్టం. ఒకవేళ అమ్మవారి దగ్గరకు వెళ్లి పేరు పెట్టి అదే పనిగా లలితా.....లలితా.....లలితా..... అన్నామనుకోండి మనకి ఆవిడ గురించి ఏమైనా తెలుస్తుందా!!! తెలియదు. అలా ఒక 1000 సార్లు లలితా.....లలితా.....లలితా..... అంటే ఏమైనా ఉపయోగం ఉంటుందా!!! లేకపోతే అమ్మవారికి కొన్ని పేర్లు చెప్తే ఏమైనా తెలుస్తుందా... అంటే ఇది లౌకికంగా పేర్లు పెట్టి పిలవడం కాదు స్తోత్రము. నామములు గౌనములు. లలితా సహస్రనామ స్తోత్రం చదవడం అంటే లలితా సహస్రనామ స్తోత్రం కొన్నాళ్ళకి నోటికి వచ్చేసి అప్పచెప్పేయడము కాదు. లలితా సహస్రనామ స్తోత్రం చదివేటప్పుడు ఒక్కొక్క నామం చెప్తున్నప్పుడు ఒక్కొక్క గుణం ప్రకాశించినటువంటి కారణం చేత మననస్సును హత్తుకుని నిలబడి పోవాలి.ఏదో ఒక నామం దగ్గర ఒంటి మీద వెంట్రుకలు నిక్కపొడుచుకుని కన్నుల నీరు వచ్చుఇమ్మా!! ఇంత దయ కలిగిన దానివా తల్లీ.....ఇన్ని గుణములా..... ఈ గుణములన్ని మమల్ని అనుగ్రహించడం కోసమని ప్రకాశించినటు వంటి గుణములా....లేకపోతే అసలు గుణముల యొక్క అవసరం అసలు నీకేంటి....నీవు గుణాతీతమైనటువంటి వ్యక్తివి....నీవు అటువంటి తల్లివి. గుణములను ప్రకాశించేటట్టుగా అవసరం ఇచ్చారు. పిల్లాడికి అజ్ఞానం లేకపోతే, మన్నిచేటటువంటి గుణం అమ్మదెలా ప్రకాశిస్తుంది. పిల్లాడికి అజ్ఞానం ఉంది కాబట్టే అమ్మ దగ్గర దయా అనే గుణం ప్రకాశించింది. పిల్లవాడి దగ్గర అవిద్య ఉందికాబట్టి అమ్మవారు వాడ్ని జ్ఞానమంతుడ్ని చేయగలిగి నటువంటి ఔదార్యము, అటువంటి శక్తి అమ్మవారి యందు ప్రకాశించింది.

# సంకీర్తన



# సమాజ నిర్ధేశకులు సన్మానానికి అర్హులే

- పెద్ద బొడ్డేపల్లి వైయస్సార్సీపి కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం
- విజయభాను విలేఖరికి ఉపాధ్యాయులు కౌన్సిలర్లు ఘనంగా సత్కారం



సీనియర్ పాత్రికేయులు అప్పలరాజు కు సన్మానం చేస్తున్న కౌన్సిలర్, ఉపాధ్యాయులు

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : పాఠశాలలు విషయం లోనూ... పిల్లలకు అన్యాయం జరిగితే సహించలేని విషయం లోనూ.. స్పందించే హృదయం ఉన్న విలేఖరికి సన్మానం చేయడం మంచి పరిణామం అని కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు అందరూ కలసి సన్మానం చేయడంలో విలేకరులు బాద్యత మరింత పెరిగింది అన్నారు.సమాజానికి దిశా నిర్దేశం చేయాలనుకునే వారికి సన్మానం చేయడం మంచి తరుణం అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వూడి అప్పారావు తో పాటు మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కలసి అనేక సంఘాలుకు నాయకత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న, సీనియర్ పాత్రికేయులు మార్తి అప్పలరాజు కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిజమైన వార్తలకు తావు లేకుండా పోతుందన్నారు. ఇటువంటి తరుణంలో ఖచ్చితమైన సమాచారాన్ని 'టివీ 8 వైజాగ్' వీడియోలు ద్వారా విశ్లేషణ ఇస్తూ వార్తలు ప్రచురించినందుకు విలేకరులను ప్రోత్సహించాల్సిన, సన్మానం చేయాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో...

పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు బేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ కి దారేది..?

- మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ దాసరి చంద్రయ్య



దేవరాపల్లి : మండలంలోని వెంకటరాజుపురం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మా జీరాయితీ పొలాలు అంటూ జగనన్న కాలనీ కి వెళ్లే గ్రావెల్ రోడ్డు ను జెసిబితో నేలమట్టం చేసి మట్టితో కలిపి వేశారని రాకపోకలు నిలిపి వేయడానికి అడ్డంగా ముళ్ళ కంచె వేసి కప్పివేశారంటు ఆ గ్రామ సర్పంచ్ దాసరి చంద్రయ్య శనివారం తహశీల్దార్ జె. రమేష్ బాబు కు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బ లక్ష్మి కు, స్థానిక స్టేషన్లో ఫిర్యాదులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చోడవరం వెళ్లే ఆర్అండ్బి రోడ్డు నుండి పెనగంటి, దాసరి వారి కళలు మీదగా జగనన్న కాలనీ కి వెళ్లే ఇదే రోడ్డు మార్గం ను గతంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి గ్రావెల్ రోడ్డు వేయడం జరిగిందని నాటి నుంచి రాకపోకలు సాగిస్తున్నా ఈ రోడ్డు మార్గాన్ని వనుము వెంకటేష్, లెక్కల దాలిబాబు, పెనగంటి చంద్రశేఖర్, వనుము దేముడుబాబు, లెక్కల ఆరి బాబు, రెడ్డి రామునాయుడు, లెక్కల సూర్యనారాయణ, లెక్కల అర్జున, లెక్కల ధనుంజయనాయుడు, వరదపురెడ్డి పైడితల్లి, మనుము సత్తిబాబు, లెక్కల గోవింద అను రైతులు తమ సొంత జిరాయితీ పొలాలు అంటూ ఆ రోడ్డు మార్గాన్ని పూర్తిగా నేలమట్టం చేసి ముళ్ళ కంచె వేశారని ఈ విషయంపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి జగనన్న కాలనీ కి రోడ్డు మార్గం చూపాలని అధికారులను కోరినట్లు ఆయన వెల్లడించారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ,మంగళ,వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ అతి కొద్ది మంది సిబ్బందితో ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ఎం.కె.టి.వి.ప్రసాద్,ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయం

## ఆధ్యాత్మిక సౌరభాల గుబాళింపు - జస్టిస్ శేషసాయి





సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని శనివారం జస్టిస్ శేషసాయి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు అనంతరం వ్రతాలు పూజలకు ఏర్పాటుచేసిన కొత్త మండపం కళ్యాణ మండపంపై ప్రశంసల జల్లు కురిపించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి. కొత్త మండపాన్ని లక్ష్మీనారాయణ వ్రతం, ఇతర సేవలకోసం ఉపయోగించడం అద్భుతంగా ఉందన్నారు. కళ్యాణ మండపాన్ని, అందులోని స్వామివారి వాహనాలను అందంగా తీర్చిదిద్దారంటూ కొనియాడారు. కరోనా కష్టకాలంలోనూ ఆలయంలో జరుగుతున్న చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు ఈఓ సూర్యకళ దగ్గరుండి వివరించారు.

ఆధ్యాత్మికతతో నిండిన ఈ పవిత్ర ఆలయ దర్శనంతో నా జన్మ ధన్యమైన భావన కలుగుతోంది అంటూ జస్టిస్ శేషసాయి విజిటర్స్ బుక్ లో రాశారు దేవస్థానం సమీపంలోకి వచ్చినవెంటనే ఆధ్యాత్మిక సాంస్కృతిక సౌరభాలు గుభాళిస్తున్నాయన్నారు ఇంతకు ముందు కూడా దేవస్థానానికి వచ్చానని జస్టిస్ శేషసాయి తెలిపారు.

# మన్యం లో మన చుట్టూ ఉండే వాటిని వినియోగించాలి

## పోషక విలువలు పెంచుకునేందుకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేయాలి





విశాఖపట్నం జిల్లా (చింతపల్లి) : మన చుట్టూ ఉండే, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగే ఆహారాన్ని తీసుకోవడం విషయంలో మహిళలు ఎక్కువ శ్రద్ధ వహించిలని చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ గౌరీ సూచించారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు జరిగాయి. ఆమె అనేక కేంద్రాలను సందర్శించారు. చింతపల్లి అంగన్వాడీ కేంద్రం -2 లో జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. లంబసింగి లో ఐసిడి ఎస్ సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో గాది గొయ్యి అంగన్వాడీ కేంద్రంలో జరి గిన కార్యక్రమంలో లో మహిళల చేత కార్య కర్తల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగ న్వాడీ కార్య కర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పెట్టుబడి ని తగ్గించుకోవడం ఎలా..!

## వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లకు సభ్యులకు శిక్షణ



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : వ్యవసాయ పెట్టుబడి ని ఏవిధంగా తగ్గించుకోవాలనే విషయంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో నర్సీపట్నం మార్కెట్ యార్డ్ లో డివిజన్ స్థాయి లోని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లకు సభ్యులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఏ డి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు అనేక సందేహాలను లేవనెత్తారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం వల్ల వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది అన్నారు. వ్యవసాయశాఖ ఆత్మ హార్టికల్చర్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ ఒక ఎకరా పొలం పండించి రైతులకు చూపించాలన్నారు. అప్పుడే ప్రయోజనం ఉంటుందని కే యల్లవరం సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు సూచించారు.

ఈ కార్యక్రమంలో...

ఏరువాక సైంటిస్ట్ డాక్టర్ ప్రదీప్, జిల్లా వనరుల కేంద్రం ఏడి శ్రీనివాస రావు, గొలుగొండ హార్టికల్చర్ అధికారిణి సుదర్శన, ఆత్మ బిటీఎం కిషోర్ మండల వ్యవసాయ అధికారులు చిరంజీవి, మధుసూదన్రావు, విజయలక్ష్మి, అరుణ కుమారి ,ఏవో టెక్నికల్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషకాహార మాసోత్సవాలు

## వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్లి గోపి హాజరు



పరవాడ : మండలంలోని గొర్లెవాణిపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు శనివారం ఏర్పాటు చేసారు. జె ఎన్ను ఆర్ ఎం కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ గొర్లె అమ్ములు కుమారుడు వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్లి గోపి హాజరై వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు తల్లులకు అందజేసారు .అనంతరము గొర్లిగోపి మాట్లడుతూ పోషకార ప్రాముఖ్యతను తల్లులుకు వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జునరావు ,త్రినాధ రావు, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ దేవి, బి.రమణీ, విజయలక్ష్మి, వై.వి.లక్ష్మి, మహిళా సంరక్ష కులు యశోద, అగ్రి కల్చర్ అసిస్టెంట్ స్రవంతి, తల్లులు తదితర్లు పాల్గోన్నారు.

# ఐసిడిఎస్ సేవలు అభినందనీయం

## పోషకాహార స్టాల్ ని పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్ చైర్పర్సన్ ఆదిలక్ష్మి



పోషకాహార ప్రదర్శన తిలకిస్తున్న ఎమ్మెల్యే, చైర్ పర్సన్

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఐసిడియస్ సేవలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు, నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు సంయుక్తంగా నర్సీపట్నం ఆర్డీవో సమావేశ మందిరంలో పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్టాల్సును చూసి ముచ్చటపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, వేములపూడి డాక్టర్ విజయలక్ష్మి ,వైస్ చైర్మన్ నరసింహమూర్తి ,పార్టీ పట్టణ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు బేతిరెడ్డి విజయ్, యాదగిరి శేషు, కో ఆప్షన్ సభ్యుల లగుడు స్వామి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోట ఉరట్ల సిడిపిఓ అరుణకుమారి, నర్సీపట్నం సిడిపిఓ రమణి ,సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కసారిగా కుప్పకూలిపోయిన 20 ఏళ్ల మర్రిచెట్టు

## ఒక కారుపాక్షికంగా, రెండు బైకులు, ఒక బండి తీవ్రంగా దెబ్బతిన్నాయి

విశాఖపట్నం : ద్వారాకనగర్ మొదటి లైన్లో సత్యం రెస్టారెంట్ సమీపంలో సుమారు 20 ఏళ్ల మర్రిచెట్టు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. చెట్టు క్రింద ఒక బండి తీవ్రంగా దెబ్బతినగా, రెండు బైకులు, ఒక కారు పాక్షికంగా దెబ్బతింది. విషయం తెలుసుకున్న 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి జెడ్సీ-3 శివప్రసాద్‌తో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సంబందిత హార్టికల్చర్ అధికారులుతో మాట్లాడి జరిగిన రెండు గంటల లోపే మొత్తం స్థలాన్ని క్లియర్ చేసి చెట్టుని నరికి లారీలు ద్వారా డంప్ చేసి ట్రాఫిక్ అంతరాయం లెకుండా చేశారు. మొత్తం పని పూర్తి అయ్యేవరకు కార్పొరేటర్ దగ్గరుండి పర్యవేక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ- 3 శివప్రసాద్, శానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ సత్యం, వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, వెంకన్న, ఆశిష్, నాగేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.



# గుంతలను పూడ్చిన అంబులెన్స్ డ్రైవర్లు

కొయ్యూరు : కొయ్యూరు మండలం మర్రిపాలెం నుంచి డౌనూరు మధ్యలో గల రోడ్డులో ఏర్పడిన పెద్ద గుంతలను డౌనూరు పిహెచ్‌సి అంబులెన్స్ డ్రైవర్ గొర్లె కాంతారావు, ఫీడర్ అంబులెన్స్ డ్రైవర్ వెంకట్‌లు గుంతలను స్వయంగా పూడ్చివేశారు. దీంతో వీరిని పలువురు అభినందించారు.

# దోమల నియంత్రణ చర్యలు చేపట్టిన

## 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు

విశాఖపట్నం : 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు వార్డ్ పరిధి లో ఎఎన్ బీచ్ హాస్పిటల్ పక్క సందు లో డెంగ్యూ కేసు నమోదు కావడంతో తెలిసిన వెంటనే అధికారులు తో కలిసి హుటాహుటీన వెళ్లడం జరిగింది. అక్కడ చుట్టూ పక్కల ఉన్న నివాసితులుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. దోమల వృద్ధికై నియంత్రణ చర్యలు చేపట్టారు. అదేవిధంగా వీధులలో నిలవ ఉన్న నిండిన నీళ్ల కుండీలలో పురుగు కనిపిస్తే నీళ్ళని పరబోసి శుభ్రపరిచారు....మనల్ని మనం రక్షించుకోవడానికి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి సమయం కేటాయిద్దాం! ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకుందాం!! దోమలను నివారిద్దాం!!! ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ శాస్త్రి, జోనల్ కమిషనర్ రమణ, వార్డ్ నాయకులు, సీఓ,వార్డ్ ఆర్.పి లు, సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 6 నుండి 12 వరకు

# ఉపాధి కార్యాలయంలో డిజిటల్ జాబ్ మేళా



కంచరపాలెం : ఈనెల 6 నుండి 12 వ తేది వరకు కంచరపాలెం ఉపాధి కార్యలయంలో డిజిటల్ జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి (టెక్నీకల్) ె.సుధా శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.ప్రముఖ ప్రైవేటు సంస్థ లో ఉద్యోగాలకు సంబందించి వారం రోజుల పాటు "ఆన్ లైన్ డిజిటల్ జాబ్ మేళా " నిర్వహిస్తునట్లు తెలిపారు.

పిల్స్ ఎగ్జి క్యూటివ్, డెలివరి ఎగ్జిక్యూటివ్, కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్ తదతర ఉద్యోగా లకు సంబందించి జాబ్ మేళా నిర్వహిస్తున్నా మన్నారు. పదవ తరగతి , ఇంటర్ ఆపైన విద్య అర్హత పొందిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులన్నారు .అలాగె అభ్యర్థులు ఇంగ్లీష్, తెలుగు మరియు హింది అనర్గళంగా మాట్లాడటం ముఖ్యమన్నారు. ఇంటర్వ్యూలు "ఫోన్" ద్వారా నిర్వహించడం జరుగుతుందని అసక్తి గల అభ్యర్థులు తమ పేర్లును "నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ www. nes. gov. in లో జాబు సీకర్ "లాగిన్ ద్వార నమోదు చేసుకుని వారి మొబైల్ కి వచ్చిన nes i సెంటర్ తో జాబ్ మేళాకు హాజరు కావలసి ఉంటుందన్నారు.

# పోర్టు పాఠశాలలో 8వ తరగతి విద్యార్థుల కొనసాగింపుకు పోర్ట్ చైర్మన్ అంగీకారం



కంచరపాలెం : పోర్ట్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థుల కొనసాగింపుకు ఎట్టకేలకు పోర్ట్ చైర్మన్ రామ్మోహన్ రావు అంగీకరించారు. స్థానిక సాలిగ్రామ పురంలోని పోర్టు పాఠశాలల కొనసాగింపుపై శాశ్వత పరిష్కారం చూపాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఇటీవల నగరానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు, బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జి.వి.ఎల్. నరసింహారావును కలిసి వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం ఉదయం పోర్టు చైర్మన్ కె రామ్మోహన్ రావును జీవీఎల్ నరసింహారావు, విష్ణుకుమార్ రాజు, తదితరులు కలిసి విద్యార్థుల సమస్యలు ఆయనకు వివరించారు. సాలిగ్రామపురం పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ప్రభుత్వ పాఠశాలలు లేవని, కాబట్టి పేద విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగ పడుతున్న పోర్టు ఉన్నత పాఠశాలను కొనసాగించాలని వారంతా విజ్ఞప్తి చేశారు. స్పందించిన పోర్టు చైర్మన్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండ, అదే పాఠశాలలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారంతా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారిలో బిజెపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం సెక్రటరీ కే శంకర్రావు, పోర్ట్ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ తుమ్మల త్రినాధ రావు, వార్డు అధ్యక్షులు దూది వీరబాబు, బీజేవైఎం అధ్యక్షుడు తిరుమరెడ్డి సత్యారావు ఉన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించటం సమాజానికి చాలా అవసరం

**పెద్ద బొడ్డేపల్లి కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారాలు**



ఉపాధ్యాయులను సత్కరించిన బేతిరెడ్డి రత్నం విజయ్ తదితరులు

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఉపాధ్యా యులను సత్కరించుకోవాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందని పెద్ద బొడ్డేపల్లి కౌన్సిలర్లు బేతిరెడ్డి రత్నం అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరకు దంపతులిద్దరూ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాఠశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఇప్పటికే మాదిరి కరమైన పాఠశాలలు ప్రారంభోత్సవాలు (నాడు-నేడు) జరుగుతుందన్నారు .మంచి సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఇటువంటి కాలంలో తాము చదువుకోలేక పోతున్నందుకు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసుకుంటూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చినానాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊడి అప్పారావు, వైయస్సార్ సిపి నాయకులు బేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ హైస్కూల్ లో ఎంఈఓ ఆధ్వర్యంలో నాడు-నేడు కార్యక్రమం



భీమునిపట్నం : స్థానిక మున్సిపల్ హైస్కూల్ లో ఎంఈఓ కె అమృత బాలామణి ఆధ్వర్యంలో నాడు-నేడు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్ -ఇఇ నర్సింహారావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన నాడు నేడు కార్యక్రమం గురించి మాట్లాడారు. అదేవిధంగా ఎపిఎస్ఎస్-ఎఇ ఈ కార్యక్రమం జరిపించారు. ఎంపిడిఓ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం,నోడల్ హెచ్.ఎం మురళీమోహన్, భీమునిపట్నం మండల సిఆర్పీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎస్ఆర్‌పి నంబర్ ప్లేట్లను మాత్రమే వినియోగించాలి



కంచరపాలెం : రహదారి పై రాకపోకలు సాగిస్తున్న వాహన దారులు తమ వాహనాలకు హెచ్ ఎస్ఆర్.పి నంబర్ ప్లేట్లను మాత్రమే అమర్చాలని రవాణా శాఖ ఉప కమిషనర్ రాజా రత్నం శనివారం ఒక ప్రకటన ద్వార స్పష్టం చేసారు. ఈమేరకు ఉదయం 8 గంటల నుండి గంభీరం, మద్దిలపాలెం, గాజువాక , నర్సీపట్నం మరియు అనకాపల్లి తదితర ప్రాంతల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించమని అన్నారు . తనిఖీల్లో ఫేన్సీ నెంబరు ప్లేట్లుతో తిరుగుతున్న 51 వాహనలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై వాహన దారులు హెచ్ ఎస్ఆర్.పి నంబర్ ప్లేట్లను మాత్రమే తమ వాహనాలకు వినియోగించాలని తమ తనిఖీల్లో వాహనాలకు ఫేన్సీ నెంబరు ప్లేట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేసారు. రవాణా శాఖ నిబంధనలు పరుస్తూ సహకరించాలని సూచించారు .తనిఖీల్లో యం.వి.ఐ. లు కె.వి.ప్రకాష్ రావు డి.పి.రంగా రావు, బాలాజీ రావు, రోఖిమున్నిషా, వై శ్రీనివాస రావు, వేణు గోపాల రావు, రాజా రావు ఎ.యం.వి.ఐ. లు సత్యనారాయణ శ్రీధర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వరలక్ష్మీ



మాకవరపాలెం : మాకవర పాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గొర్లి వరలక్ష్మికు ఆంధ్రప్రదేశ్ మహిళా కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లా డుతూ తనకు ఈ పదవి కల్పించిన ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ

విశాఖపట్నం : దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ.మల్లికార్జున హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిస్కారానికై ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మౌన ప్రదర్శన నిర్వహించాయి అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అంద జేసాయి.1994 లో మధురవాడలోనూ, 2005 అక్రిడిటేషన్ సంఘానికి తిమ్మాపురం లోను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి మరియు ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీను బాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర శాఖ అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ లు జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను తనకు అందజేయాలని డిపిఆర్ఓ మణిరాంను ఆదేశించారు.చిన్న పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు జారీ విషయమై ప్రభుత్వానికి లేఖ రాసానని చెప్పారు.కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో అక్రిడిటేషన్ ఉన్నా లేకపోయినా ప్రతి జర్నలిస్టుకు బీమా సదుపాయం కల్పించాలని డీపీఆర్ఓను ఆదేశించారు. ప్రతి జర్నలిస్టు ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.జర్నలిస్టుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.కోవిడ్ తో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలు మరియు బాధితు జర్నలిస్టులను ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో జాతీయ సంఘం కార్యదర్శి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మధు జి. కాంతారావు, నగర కార్యదర్శి ఎస్. అనురాధ కోశాధికారి బి.సీతారామమూర్తి,ఉపాధ్యక్షులు పితాని సూర్యప్రసాద్, కామాకుల మురళీకృష్ణ ,ఎన్.రామకృష్ణ,జాతీయ కౌన్సిల్ సభ్యులు మరియు నగర శాఖ సంయుక్త కార్యదర్శి జి. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ లు ఇజ్రాయిల్ బాపూజీ,కామన్న,ఎంవి. రాజ శేఖర్, శర్మ సీనియర్ జర్నలిస్టులు వి.డి.ఎస్.రామరాజు .నరసింహారావు, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో మౌళిక సదుపాయాల కల్పనకు పటిష్టమైన చర్యలు

## నవరత్నాలు సమర్థవంతంగా అమలు

- గిరిజన పుత్రులకు మెరుగైన వైద్య సేవలు.
- కోవిద్ థర్డ్ వేవ్ నివారణకు ముందస్తు చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు పక్క అమలు.
- ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ



పాడేరు : గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాల కల్పనకు పటిష్టమైన చర్యలు చేపడతామని ఐటీడీఏ పీవో గోపాల కృష్ణ రోణంకి స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలను, నవ రత్నాలను, సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన అవాసాలపై హెబిటేషన్ ప్రొఫైల్ సిద్ధం చేస్తున్నామన్నారు. 11 మండలాల్లో ఎన్ని గిరిజన అవాసాలు ఉన్నాయో, విద్యుత్ ఐటిడిఎ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల్లో ఉన్న సంఖ్యలో వ్యత్యాసాలు ఉన్నాయని ,వాటిని అధిగమించడానికి ఖచ్చితమైన హబిటేషన్ ప్రొఫైల్ రూపకల్పనకు గతవారం వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐటీడీఏ పివోగా బాధ్యతలు చేపట్టి రెండు నెలల 18 రోజుల్లో, 100 గ్రామాల్లో పర్యటించనాని, రానున్న ఏడాదిలో పూర్తిస్థాయిలో రహదారులు, తాగు నీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు మెరుగుపర్చడానికి కృషి చేస్తామన్నారు.డోలి మోతల గ్రామాలను గుర్తించి ,రహదారుల సదుపాయాలు కల్పిస్తామన్నారు. గిరిజన ప్రాంతంపై తనకుపూర్తిగా అవగాహన ఉందని, జిల్లా కలెక్టర్ నిర్దిష్టమైన లక్ష్యాలనునిర్దేశించారని తెలిపారు. ప్రతి గిరిజన గ్రామానికి రహదారి, విద్యుత్, తాగు నీటి సదుపాయాలు, ఇంటర్నెట్ సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. గిరిజనులకు మెరుగైన సేవలందించడానికి ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తామన్నారు. అక్టోబర్ 15 నుంచి పాడేరు జిల్లా ఆస్పత్రిలోనూ, నవంబర్ 1వ తేదీ నుంచి చింతపల్లి సామాజిక ఆసుపత్రి, అరకులోయ ఏరియా ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. 29 లక్షల అంచనతో ఆపరేషన్ థియేటర్లు, ఇతర సివిల్ పనులు జరుగుతున్నాయన్నారు. వైద్య పరికరాల కొనుగోలుకు ఏపీ ఎం ఐ డి సి ద్వారా టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు .ఎనస్తీషియ, పిడియాట్రిషన్, గైనకాలజిస్ట్ లను నియమించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాడు నేడు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ,ఈనెల 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కిలగడ ఆసుపత్రి నిర్మాణం ఈనెలాఖరునాటికి, కోరుకొండ ఆసుపత్రి భవనం నిర్మాణం అక్టోబర్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. థర్డ్ వేవ్ కోవిద్ ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆక్సిజన్ ప్లాంట్,డి టైప్ ఆక్సిజన్ టెండర్లు సిద్ధం చేశామని తెలిపారు. పాడేరు లో వైద్య కళాశాల నిర్మాణం 2023 నాటికి పూర్తి చేస్తామని, పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఐటీడీఏ ఆరోగ్యశ్రీ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు 15 రోజులకు ఒకసారి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. తల్లిదండ్రులు ఆమోదంతో విద్యార్థులను పాఠశాల ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు.కోవిద్ నిబంధనలు అమలు చేస్తామన్నారు. 367 పాఠశాలలో నాడు నేడు పనులు జరిగాయన్నారు. వ్యవసాయం, ఉద్యానవన పంటలను గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 2 వేల క్వింటాలు, పైనాఫిల్, సీతాఫలలు విశాఖపట్నం రైతు బజార్ కు తరలించి ,విక్రయిస్తున్నామని తెలిపారు .రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు, వైయస్సార్ హెల్త్ భవన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆధార్ సమస్యను అధిగమించడానికి 11 మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 20 వేల మందికి ఆదార్ సమస్యలను పరిష్కరించామన్నారు. మరో 5 మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 152 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్ ద్వారా ఎనిమిది వేల మందికి బ్యాంకు ఖాతాలను ప్రారంభించమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సలహా, సూచనల మేరకు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధానికి చర్యలు తీసుకుంటామని, పర్యాటక ప్రాంతాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 81 వేల మందికి అటవీహక్కు పత్రాలు పంపిణీ చేశామని, ఎస్ సి ఎ నిధులు, ఉప ప్రణాళిక నిధులు, ఉపాధి, నిధులతో సక్రమంగా వినియోగించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

# అమ్మవారి దేవాలయానికి డమరుకం వితరణ

ములగాడ: మల్కాపురం గ్రామ దేవతలైన ముత్యామాంబ కుంచమాంబ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం కోసం గ్రామ కమిటీకి మజ్జి రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు మజ్జి రమేష్,సోమేశ్ ఆర్థిక సహాయంతో శనివారం డమరకం అందించారు. దూప.. దీప.. నైవేద్యాలు ఇచ్చేటప్పుడు గంటా డప్పులు వాయి స్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉరి నాయుడు భోగవిల్లినాగ భూషణం, అధ్యక్షుడు సత్యాల మహేష్,పట్నాల పెంటా రావు,దేముడు, ఇందిరమ్మ, ఆర్మీ శ్రీను, ఉరి రుకుటి బాబురావు, భోగవిల్లి వెంకటరావు,ముప్పిడి వెంకట గిరి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

## గెలుపొందిన విజేతలకు మాజీ ఎంపీపీ చేతులు మీదుగా బహుమతులు అందజేత



పరవాడ : మండలంలో వాడచీపురుపల్లి పంచాయతీ గొల్లపేట గ్రామం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకులు శనివారం ఘనంగా నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు పెద్దల చేతులమీదగా బహుమతి ప్రధానం చేసారు. అలాగే దాతల సహాయంతో ఉత్సవ ముగింపురోజు శనివారం అన్నసమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరు శ్రీకృష్ణుని దర్శించుకుని అన్నసంతర్పణలో పాల్గొని ప్రసాదాలు స్వీకరంచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి మాసవరపు అప్పలనాయుడు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా ,మాజీ ఎంపీటీసి కూండ్రపు శ్రీరాం మూర్తి,వార్డు మెంబర్లు రెడ్డి నారాయణరావు , వియ్యపు ముత్యాలు, వియ్యపు తాతారావు, కనక రాజు, అప్పలరాజు, శ్రీ కృష్ణా యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా మొల్లి చిన్న యాదవ్

గాజువాక : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ సంస్థ డైరెక్టర్ గా వైకాపా నేత మొల్లి చిన్న యాదవ్ నియమితులయ్యారు. గాజువాక నియోజకవర్గం యాదవ సామాజిక వర్గానికి చెందిన మొల్లి చిన్న యాదవ్ నియామకం పట్ల గాజువాక నియోజకవర్గం వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొల్లి చిన్న యాదవ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు దోహదపడ్డ ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కి, నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాల కార్మిక వ్యవస్థ అభివృద్ధికి అడ్డంకి



ములగాడ: బాల కార్మిక వ్యవస్థ అభివృద్ధికి ఆటంకమని, నాగరికతకు తీవ్ర విఘాతమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇ.పి.యస్. భాగ్య లక్ష్మీ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రి ప్రదము సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లో ప్రభుత్వం , స్వచ్ఛంద సంస్థల పాత్ర అనే అంశంపై శనివారం నిర్వహించిన వక్తృత్వ పోటిని ఆమె ప్రారంభిస్తు - పాఠశాల బయట ఉన్న అనగా చదువుకోని పిల్లలందరూ బాల కార్మికులేనని అన్నారు. 18 సంవత్సరాల లోపు చదువు, ఇంట గాని, బయట గాని, ఇష్టపూర్వకంగా గాని, బలవంతంగా గాని, డబ్బు తీసుకొని గాని, తీసుకోక గాని పని చేసి తద్వారా ఆరోగ్య సమస్యలతో సతమత మయ్యే వారే బాల కార్మికులని, వీరి సంఖ్యను తక్షణం తగ్గించాలని అన్నారు. పేదరికం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ,అనారోగ్యం, స్కూలు వాతావరణం ఈ ఆకర్షనీయంగా ఉండకపోవడం, ఇంటికి దూరం లో స్కూలు ఉండడం,బాలికలకు సమాజంలో రక్షణ లేక పోవడం, బాలికల అక్రమ రవాణా,సామాజిక మద్యమాల ప్రభావం పిల్లలపై అధికంగా ఉండడం , చదువు ఉద్యోగాన్ని ఇవ్వలేక పోవడం వంటి కరణాలు బాల కార్మిక వ్యవస్థకు దారి తీస్తు న్నాయని అన్నారు . అనంతరం విద్యార్థినులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వాలు చే బడుతున్న సంక్షేమ పథకాల గురించి, జాతీయ బాల కార్మిక వ్యవస్థ ప్రాజక్ట్ గురించి, బాలల హక్కుల గురించి, బాలల రక్షణకు ఉపయోగించే టోల్ ఫ్రీ నంబర్ 1098 గురించి, రాజ్యంగంలోని 24 వ, నిబంధన గురించి, ఇతర చట్టాలు, పిల్లల అభివృద్ధికై పాటు బడే స్వచ్ఛంద సంస్థలు , వాటి పనితీరు , మధ్యాహ్న భోజన పథకం మొ.. అనేక విషయాల గురించి తమ అభిప్రాయాలు వివరించారు . ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలో అద్భుతంగా ప్రసంగించిన ఎస్. వసంత లక్ష్మి , ఎం. ఉమా వెంకట సాయి , ఆర్- నందిని, వి. ఆదిత్య , సిస్టర్ పావని, కుసుమ, ప్రమీల, కామేశ్వరి, నూర్జాహన్, తదితరులను ప్రత్యేకంగా అభినందించి బహు మతులను అందజేశారు. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు వై. అనసూయ దీవి, వి. అంజలీ దీవి, సంధ్య, నదియ సమన్వయం చేసారు. విజేతలను ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎం.వై నరసింహం నియామకం

విశాఖపట్నం : విశాఖ న్యాయ శాఖ లో బాధ్యతలు నిర్వహిస్తున్న టువంటి ఎం వై నరసింహని ఇటీవల నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో విశాఖ నగర మేయర్ జి హరి వెంకటి కుమారి చేతుల మీదుగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎంవై నరసింహమాట్లాడుతూ తనపై ఉంచిన ఈ బాధ్యతను నిజంగా అందరి సహాయ సహకారాలతో నిర్వహిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# ఘనంగా చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం : మాజీ మంత్రివర్యులు, పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదినం పురస్క రించుకొని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమము జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రమణ్యం, జిల్లా పార్టీ నాయకులు విల్లూరి చక్రవర్తి, దాసరి సత్యనారాయణ, వలి శెట్టి తాతాజీ, విల్లా రామ్ మోహన్ కుమార్, తమ్మిన విజయ్ కుమార్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, గన గళ్ళ సత్య, ఈతలపాక సుజాత, సారిపల్లి మహేష్, షేక్ రహంతుల్లా, మహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీం ఆకాలం మరణం

# ముస్లింలకు తీరని లోటు



గాజువాక : అజీమాబాద్ ముస్లిం గ్రామ మత పెద్ద అయినటువంటి అబ్దుల్ అజీం ఆకాలం మరణం అజీమాబాద్ గ్రామంలో ఉన్నటువంటి ముస్లిం సమాజానికి విషాదంమని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. %శ్రీ%గాజువాకలో ముస్లిం మైనార్టీ సంబంధిత మత సామరస్యం సమస్యలు ముస్లింల ఏకగ్రీవ సమ్మేళనం పై కృషిచేసి, మత పెద్దగా గత 50 ఏళ్ల మసీదుకు తమ సేవలతో అత్యధిక సహాయ సహకారాలు అందిస్తు,ఇక్కడ ఉన్న ముస్లింల మనోభావాల తగ్గట్టుగా కృషిచేసిన ఆ యొక్క సేవలను ఎన్నటికీ మర్చిపోలేనివ ని,ఆయన అకాల మరణం గాజువాక ముస్లింలకు, విశాఖపట్నం జిల్లా ముస్లింలకు తీరని లోటుగా మిగిలి పోయిందని, యావన్మంది ముస్లింలు అజీమాబాద్ జామియా మసీదు మత పెద్దలు, ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్లు, దర్గా మేనేజ్మెంట్, ఇతర ముస్లిం సంఘ సభ్యులు ఆయనకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతు భరోసా కేంద్రం ను తనిఖీ చేసిన సీఈవో దామోదర్ నాయుడు



అన్నవరం/తొండంగి : తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం రైతు భరోసా కేంద్రం ను రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ దామోదర్ నాయుడు, డిఎల్ డిఎ ఈవో డాక్టర్.ఆర్ వెంకటేశ్వరరావు. విఏఎస్. డాక్టర్.సి.హెచ్ యోగేశ్వరరావు శనివారం ఉదయం అకస్మాత్తుగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలన చేస్తూ రైతులకు ఫోన్ చేసి మాట్లాడారు. అదేవిధంగా లింగంపర్తి గ్రామంలో నాడీపతి గోశాలను సంద ర్శించి పుంగనూరు ఆవులు జాతి అభి వృద్ధికి మిషన్ పుంగనూరు అమలు పరుస్తామని సీఈవో దామోదర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలూరు ఏహెచ్ఏ జి. రాజబాబు గోపాలపట్నం ఏహెచ్ఏ వి.మంగరాజు అటెండర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు సుందరపు శ్రీనివాస్ కు 'సేవ రత్న' అవార్డు



పరవాడ : ప్రముఖ సంఘసేవకుడు, వైయస్సార్ సిపి పార్టీ సీనియర్ నాయకుడు, మాతృమూర్తి సంస్థ అధినేత సుందరపు శ్రీనివాస్ కు ప్రతిష్ఠాత్మకమైన "సేవ రత్న" అవార్డు వరించింది. మదర్ తెరిసా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కే. కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పలు రంగాలకు చెందిన నిష్ణాతులకు వివిధ అవార్డులను సుమారు 21 సంవత్సరాల నుంచి అందిస్తున్నామన్నారు. సుందరపు శ్రీనివాస్ సమాజ సేవలో చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశామన్నారు.

అవార్డు గ్రహీత సుందరపు శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ మెడికల్ క్యాంప్స్, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించానన్నారు. తన తల్లి తండ్రులే తనకు ఆదర్శమన్నారు. పేదలకు, మహిళలకు కరోనా సమ యంలో పేదలకు అన్నదానం, వస్త్రదానం, వైద్య దానం చేశా నన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అవార్డు గ్రహీతలు నగరానికి చెందిన ప్రముఖులు పాల్గొని సుందరపు శ్రీనివాస్ ను అభినందించారు.

# ఎంఎస్ఎంఈ డైరక్టర్ గా నదియా

## సిఎం జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నదియా

పరవాడ : రాష్ట్ర ఎంఎస్ ఎంఈ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ గా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం తాడి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శీలం నదియాను పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.ప్రస్తుతం నదియా అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా పార్టీ వ్యవహారాలను ముందుండి నడిపించే కార్యకర్తగా మంచిపేరు తెచ్చుకుని అధిష్టానం దృష్టిని ఆకర్షించారు.తనపై నమ్మకంతో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరక్టర్ గా తనను నియమించినందుకు ఏపి ముఖ్యమత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి,పార్లమెంట్ సభ్యులు,ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ విజయసాయిరెడ్డికి నదియా కృతజ్ఞతలు తెలియజేసారు.తనకి ఈ పదవి రావడానికి కారణభూతులైన పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ కు,అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతమ్మకి,వైకాపా కేంద్ర కమిటీ సభ్యులు పైలా శ్రీనివాసరావుకి,జెడ్పీటీసి అభ్యర్థి పియస్ రాజుకి ఈ సందర్భంగా నదియా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కార్పొరేషన్ జాబితాలలో మండలానికి చెందిన నదియాను డైరక్టర్ గా నామినేటెడ్ చేయడం పట్ల మండల వైకాపా శ్రేణులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# సీజనల్ వ్యాధుల పై అవగాహన



కంచరపాలెం : డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధుల నివారణపై జోన్ - 5 పరిధిలో గల సచివాలయాల సెక్రటరీలకు శనివారం నగరంలో గల సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో జీవీఎంసీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ మేడపురెడ్డి మల్లయ్యనాయడు, మాట్లడుతూ సీజనల్ వ్యాధులు రోజురోజుకి చాప క్రింద నీరులా ఉధృతమవుతున్న తరుణంలో సచివాలయ సెక్రటరీలు, వాలెంటీర్లు, తమకు కేటాయించిన గృహాలలోనూ, గృహ పరిసరాలలోనూ యాంటి లార్వల్ ఆపరేషన్ ను పక్కాగా నిర్వహించాలన్నారు. వాతావరణంలో మార్పులు సంభవి స్తున్నందున జ్వరాలు కూడా అధికంగా నమోదవు తున్నాయని కాబట్టి ప్రజలకు సీజనల్ వ్యాధులపై వారికి అర్థమయ్యే రీతిలో అవగాహణ కల్పించాలన్నారు. ముఖ్యంగా సచివాలయ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రతీరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటలలోపు తమకు కేటాయించిన గృహాలను సందర్శించి వారి బాగోగులను తెలుసుకొని వారి గృహాలలో ఉన్న నీటి నిల్వలను తణిఖీ చేసి అందులో డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా కారక దోమలు ( లార్వా) ఉన్నట్లయితే వాటిని ఆ ఇంటి నివాసితులతో తొలగింపజేయాలని సూచించారు. ఏది ఏమైనప్పటికీ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా వంటి వ్యాధుల విజృంభనను అదుపు చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల కారక దోమలు ఎలా ఉంటాయి, అవి ఎలా వృద్ధి చెందుతాయి, వాటి జీవితకాలం ఎంత, ఏ దోమ వలన ఏ వ్యాధి ప్రబలుతుంది, వాటి నివారణ, చికిత్స, ఏ వ్యాధి వలన ఏఏ లక్షణాలు ఉంటాయి తదితర అంశాలపై సెక్రటరీలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ - 5 ప్రజా ఆరోగ్య శాఖ సహాయ వైద్యాధికారి రాజేష్, జీవీఎంసీ బయాల్జిస్ట్ దొర, మలేరియా ఇనిస్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్, పలు వార్డుల శానిటరీ ఇనిస్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్లు పాటు సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఏపీలోనే తొలిసారి విశాఖలో బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్

# ప్రారంభోత్సవం చేసిన నగర మేయర్




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా విశాఖలో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అందించడం జరుగుతుందని నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె హెచ్.సి.జి. కేన్సర్ ఆస్పత్రి లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లడుతూ బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స కొరకు ఇతర రాష్ట్రాలు వెళ్ళవలసి వచ్చేదని, నేడు మన విశాఖలో అందుబాటులోకి రావడం హర్షనీయమని, కేన్సర్ హాస్పిటల్లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, ఇతర ప్రైవేట్ హాస్పిటల్ లో రూ.20 లక్షలు అయ్యే క్యాన్సర్ చికిత్స, ఈ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 6 లక్షలకే అందించడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు అందుబాట్లోకి తేవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సి.ఇ.ఒ. డాక్టర్ ఆదిత్య కౌర, వైద్యులు రమేష్ ఉప్పాడ, సంస్థ పి.ఆర్.ఒ. అశోక కుమార్ పట్నాయక్ తదితరులకు పాల్గొన్నారు.




## ఆగమ సలహా మండలిని ఏర్పాటు చేయండి

### - దేవాదాయ మంత్రికి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి సూచన



విశాఖపట్నం : దేవాదాయ శాఖ నిర్వహణలో భాగస్వామ్యమయ్యేలా ఆగమ సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామి సూచించారు. సలహామండలి సూచనలతో ఆలయాల నిర్వహణలో మార్పులు చేపట్టాలని తెలిపారు. చాతుర్మాస్య దీక్ష చేపట్టిన పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానం దేంద్ర స్వాములను మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రిషికేష్ వెళ్ళి శనివారం కలిశారు. పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు. రిషికేష్ వద్ద గంగాతీరంలో పవిత్ర స్నానమాచరించి పూజలు నిర్వహించారు. విశాఖ శ్రీ శారదాపీఠం రిషికేష్ ఆశ్రమంలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠార్చనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖకు సంబంధించిన అనేక అంశాలను, సమస్యలను స్వామి స్వరూపానందేంద్ర దేవాదాయశాఖ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దేవాదాయ శాఖలో విస్తృతంగా మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఆలయాల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నందున నిర్వహణలో లోపాలు తలెత్తే అవకాశాలున్నాయని మంత్రి వెల్లంపల్లికి తెలిపారు. అధికారులతో సరైన రీతిలో పనిచేయించాలని, ఆధ్యాత్మిక మార్గానికి బాటలు వేసేలా ఆలయాలను తీర్చిదిద్దాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లోని ఆలయాలను కేంద్రంగా చేసుకుని హిందూ ధర్మ ప్రచారం చేపట్టాలన్నారు. అన్యాక్రాంతం అవుతున్న ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆర్కియాలజీ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల అభివృద్ధికి కేంద్రంతో చర్చించాలని సూచించారు. పంచారామ క్షేత్రాల్లో సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలన్నారు. చాతుర్మాస్య దీక్ష అనంతరం పంచారామ క్షేత్రాలపై విశాఖ శ్రీ శారదాపీఠం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని స్పష్టం చేశారు. అర్చకులు, పాలక మండళ్ల మధ్య సమన్వయం ఏర్పడేలా ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లా గుళ్ల సీతారామపురం ఆలయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు.



## జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ కార్డులు అందజేత





విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటి చైర్మన్ డా. ఎ.మల్లిఖార్జున శనివారం జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వ ఉత్తర్వుల నియమ నిబంధనల ప్రకారం అక్రిడేషన్ లను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. చిన్న పత్రికలు , ఇతర మీడియాకు సంబందించి కొన్ని నిబంధనల విషయమై స్పష్టత రాగనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులకు, పెండింగ్ ఇళ్ల స్థలాలకు సంబందించి సరియైన వివరాలను తెలుసుకొని సంబంధిత నివేదికను తనకు సమర్పించవలసిందిగా డిప్యూటి డైరక్టర్ వి.మణిరామ్ ను ఆదేశించారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ, జి.జనార్ధనరావు, ఇతర సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో బైక్, కార్ రెంటల్ సర్వీసులు ప్రారంభం



విశాఖపట్నం : విశాఖలోని పర్యాటక ప్రాంతాలను బైకులు, కార్లపై ప్రయాణిస్తూ సందర్శించాలనుకునే వారికోసం రెంటల్ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. విశాఖ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బైక్, కార్ రెంటల్ సర్వీస్‌ను వాల్తేరు డీఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి ప్రారంభించారు. పర్యాటకంగా ఎంతో పేరొందిన విశాఖలో రైలు ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. పర్యావరణహితంగా ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులో ఉంచామని నిర్ణీత రుసుముతో విశాఖ నగరంలోని ప్రాంతాలను సులభంగా సందర్శించవచ్చని అనూప్ కుమార్ తెలిపారు.

## సిక్స్‌తో రోహిత్ సెంచరీ.. టీ విరామం

**టీ విరామం.. టీమిండియా 199/1**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీ విరామం సమయానికి భారత్ వికెట్ నష్టానికి 199 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 103, పుజారా 48 పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం టీమిండియా 100 పరుగుల ఆధిక్యంలో ఉంది. రోహిత్ శర్మ సెంచరీ.. భారీ ఆధిక్యం దిశగా టీమిండియా టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ నాలుగో టెస్టులో అద్భుత శతకంతో మెరిశాడు. మొయిన్ అలీ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన రోహిత్ టెస్టు కెరీర్‌లో 8వ సెంచరీని అందుకున్నాడు. 205 బంతులాడిన రోహిత్ 12 ఫోర్లు, సిక్సర్ సాయంతో సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు. కాగా రోహిత్‌కు విదేశంలో ఇదే తొలి టెస్టు సెంచరీ. ఇంతకముందు వచ్చిన ఏడు సెంచరీలు స్వదేశంలో వచ్చినవే. ప్రస్తుతం టీమిండియా 65 ఓవర్లలో వికెట్ నష్టానికి 195 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 100, పుజారా 47 పరుగులతో ఆడుతున్నారు. టీమిండియా 96 పరుగుల ఆధిక్యంలో ఉంది. **రోహిత్ శర్మ ఫిఫ్టీ.. టీమిండియా 138/1** టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ నాలుగో టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో మెరిశాడు. 152 బంతులెదుర్కొన్న రోహిత్ ఆరు ఫోర్ల సాయంతో 55 పరుగులు చేశాడు. రాహుల్ ఔటైన తర్వాత మరింత జాగ్రత్తగా ఆడిన రోహిత్ పుజారాతో ఇన్నింగ్స్‌ను నడిపిస్తున్నాడు. ప్రస్తుతం టీమిండియా వికెట్ నష్టానికి 138 పరుగులు చేసింది. రోహిత్ 56, పుజారా 34 పరుగులతో ఆడుతున్నారు.



## సీఎం జగనన్నతోనే మహిళా సాధికారత సాధ్యం

### - 2 సం॥ పూర్తి చేసుకున్న వైయస్సార్ జగన్ అన్న మహిళామణులు సైన్యం - సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాఖ సిటీ : విశాఖపట్నం పార్లమెంటరీ కమిటీ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బి రాధా వైయస్సార్ జగన్ అన్న మహిళామణులు సైన్యం సొసైటీని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సంపత్ వినాయక స్వామి ఆలయంలో రిజిస్టర్ చేసినటువంటి సొసైటీ కి పూజలు చేయించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైతే జగనన్న ముఖ్యమంత్రి అవ్వడం కోసం జగనన్న సైన్యం ఏర్పాటు చేసినటువంటి సొసైటీ

మహిళా పక్షపాతి అయిన జగన్ మోహన్ రెడ్డి మహిళల కోసం అనేక మైనటువంటి ప్రోత్సాహకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఇంతవరకు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా అన్ని పదవుల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే చెందుతుందని వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే.. ఆ ప్రాంత అభివృద్ధి చెందుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి గారు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉండటానికి మహిళా మణులు ,మహిళా మణులు సైన్యం ద్వారా చేస్తున్నటువంటి కృషికి తాను కూడా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్-రాధ,వైస్ ప్రెసిడెంట్- వెంకట్ లక్ష్మి,సెక్రటరీ-యువశ్రీ,జాయింట్ సెక్రటరీ- రాజేశ్వరి,కోశాధికారి-భవాని,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ వర లక్ష్మీ,నూకరత్నం,రవనమ్మ,ఏక్టివ్ మెంబెర్స్ శంషాద్ బేగం,స్రవంతి గారు,మెంబెర్స్ దుర్గ,నూకరత్నం, కల్పన,కమల,రెహేన, భాను,వరలక్ష్మీ తదితర మహిళలు పాల్గొన్నారు.




# అమ్మో... ఆ బస్సులు

### - రోడ్డెక్కాలంటే భయబడుతున్న ప్రజలు - మితిమీరిన వేగం , ఓవర్ టేక్ వల్లే ప్రమాదాలు



అచ్యుతాపురం : అమ్మో ... బ్రాండిక్స్ కు వెళ్ళే బస్సులు అని భయపడే పరిస్థితి ప్రజల్లో నెలకొన్నది. రోడ్డెక్కాలంటే భయపడుతున్నామని, ప్రజలు ప్రాణాలుతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పని మీద బయటకు వచ్చి ఆ పని కాస్త ముగించుకొని తిరిగి క్షేమంగా ఇంటికి చెరితే హమ్మయా .. ఆ బస్సులు నుంచి తప్పించుకొని బయటపడ్డాములే అని ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. శుక్రవారం బ్రాండిక్స్ పరిశ్రమ ఎదుట బ్రాండిక్స్ వాహనం, స్కూటరిస్టు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి.

అలాగే గత నెలలో బ్రాండిక్స్ కు వెళ్ళే బస్సు బోల్తాపడి, కార్మికులకు గాయలయ్యాయి. అసలు ఈ ప్రమాదాలకు ఎందుకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే ప్రశ్న అందరిలోను మెదలుతున్నది . నిబంధనలు కఠినంగా పాటించి అమలు చేయించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మితిమీరిన వేగం, ఓవర్ టేక్ చేయడం వల్లే ప్రమాదాలు కారణమని పలువురు అంటున్నారు. ఈ బస్సులు ప్రక్క నుండి, వెనుక వెళ్లాలంటేనే మిగిలిన వాహనదారులు, కాలిబాటన నడిచేవారు భయపడు తున్నామంటున్నారు.

డ్రైవర్ల నిర్లక్ష్యమా లేక యాజమాన్యం నిర్లక్ష్యమో అర్థం కావటం లేదని పలువురు వాపోతున్నారు . నిబంధనలుపై డ్రైవర్లకు , బస్సు యజమాన్యానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు అంటున్నారు.

ప్రమాదాలు జరగుతున్న పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com